# కలెక్టర్‌ను కలిసిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**చరకలు విలేఖరి కరీంనగర్, మార్చి, 02 :** ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా,ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి పదవి బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా అభివృద్ధికై తోడ్పాటు అందించాలని మరియు ప్రభుత్వం వారు చేపట్టబోయే పలు కార్యక్రమాలకు



సహకారం అందించడమే కాకుండా విస్తృత ప్రచారానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించాలని వారు కోరారు. నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం వారి ఆధ్వర్యంలో చేపట్టబోయేటువంటి పలు సంక్షేమ కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ చేయూతనిస్తుందని మరియు కార్యక్రమాల విజయవంతనికై విస్తృత ప్రచానానికై సంసిద్ధత వ్యక్తం చేశారు. వారి యొక్క అపార అనుభవం కరీంనగర్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


31వ వసంతంలోకి

# చరకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 03 మార్చి 2026




# విద్యా రంగానికి ప్రాధాన్యత

- ఇచ్చిన మాట ప్రకారం డిగ్రీ కళాశాల తీసుకువచ్చాం
- 2026 - 27 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ తరగతులు ప్రారంభం
- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**చరకలు విలేకరి, ధర్మపురి, మార్చి 2:** ధర్మపురిని చదువుల నిలయంగా మార్చడానికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురికి మంజూరైన డిగ్రీ కళాశాల నూతన భవన స్థలాన్ని మంత్రి అధికారులతో కలిసి ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ప్రకారం ధర్మపురికి డిగ్రీ కళాశాల తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్ మిత్రులైన రమేష్ ధర్మపురిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు సహకరించావరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను అడిగిన వెంటనే ధర్మపురికి డిగ్రీ కళాశాల మంజూరు చేశారని మంత్రి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి ధర్మపురిలో డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం నాలుగు కోర్సుల్లో 240 సీట్లు కేటాయించడం జరిగిందని మంత్రి అన్నారు. బీఏ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. నూతన డిగ్రీ కళాశాల తాత్కాలికం జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తామని, ఏడాదిలోకి పక్కా భవనం నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని అడ్మిషన్లు పొందాలని మంత్రి కోరారు. గతంలో ఇంటర్ పూర్తయిన తర్వాత డిగ్రీ కళాశాల లేక దూరప్రాంతాలకు వెళ్లలేక చాలా మంది ఆడపిల్లలు ఇంటర్ తో చదువు నిలిపివేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏనాడు ప్రజల అవసరాలను గుర్తించలేదని, మేమే రాజులు, మేమే మంత్రులు అన్నాట్లు వ్యవహరించారని మంత్రి విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం డిగ్రీ కళాశాల తీసుకువచ్చా మని మిగిలిన బస్సు డిపో, రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం వంటి హామీలు త్వరలోనే అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ధర్మపురి డిగ్రీ కళాశాలకు మంజూరు అయిన కోర్సులతో పాటు స్థానికంగా ఉన్న యువతకు విదేశాల్లో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఓరియంటల్ కోర్సుల అనుమతికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ధర్మపురి లో బీఈడీ, బీఫార్మసీ, లా కాలేజ్ లు తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజలకు


-2లో


## ఇరాన్‌లో ఉన్న

# భారతీయులు అధైర్యపడవద్దు



**చరకలు విలేకరి, ధర్మపురి, మార్చి 2 :** ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న దాడుల నేపథ్యంలో ఇరాన్ లో ఉన్న భారతీయులు అధైర్య పడవద్దని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా నుండి ఉపాధి కోసం పలువురు ఇరాన్ దేశానికి వలస వెళ్లారని ప్రస్తుతం ఇరాన్ పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు గమనిస్తుందని మంత్రి తెలిపారు. ఇరాన్ లో ఉన్న భారతీయుల యోగక్షేమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు సమాచారం సేకరి స్తున్నారని మంత్రి తెలిపారు. ఇరాన్‌లో ఉన్న జగిత్యాల జిల్లా వాసులు సైతం వారి యోగక్షే మాలను ఎప్పటికప్పుడు ప్రభు త్వానికి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇరాన్ లో ఉన్న భారతీయులు ఎవరు ఆందోళన చెందవద్దని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధైర్యం చెప్పారు.

## హోలీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి


వివరాలు 2లో


## హోలీ పండుగను

# సురక్షితంగా జరుపుకోవాలి

- ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దు.
- డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్



**చరకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 2 :** జగిత్యాల జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావర ణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. సోమవారం ఎస్పీ మాట్లాడుతూ హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని, అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో విస్తృత స్థాయిలో పోలీస్ పెట్రోలింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పండుగ సందర్భంగా ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అల్లాగే హోలీ అనంతరం


-2లో


# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**-జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చరకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 2:** ప్రతి ఒక్కరు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 87వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువల కు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహ రించిన గొప్ప ప్రజానాయకు డని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత మరియు నైతిక విలువలు ప్రజాప్రతినిధులకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారా నికి అంకితభావంతో పనిచేసిన నాయకు డిగా ఆయన చిరస్మరణీయులని అన్నా రు. ఈతరం యువత ఆయన సేవాభా వం, నాయకత్వ లక్షణాలు మరియు ప్ర జాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించా రు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నాయకుల ప్రధాన కర్తవ్యమని తెలి పారు. మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో పెట్ట డం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవు తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్స్, టీ షర్ట్స్ వితరణ



చురకలు, విలేఖరి,వెల్గటూర్,మార్చి 02 : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పరిధి గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ సమతాభావం క్రమశిక్షణ పెంపొందించేందుకు గాను గ్రామానికి చెందిన కాల్వ గంగాధర్ రావు 46 సైకిళ్ళను సోమవారం విద్యార్థులకు అందజేసి దూర ప్రాంతం నుండి నడుచుకుంటూ వెళ్లే విద్యార్థుల కష్టం తీర్చి ఉదారత చాటుకు న్నారు. అలాగే విద్యార్థులలో సమానత,క్రమశిక్షణ అలవర్చు కునేందుకు పాఠశాల యూనిఫా మ్ కు సంబంధించిన షర్టు డ్రెస్ కోడ్ ఉండేందుకు 200 టీషర్ట్స్ విద్యార్థినీ విద్యార్థులకు కీ, శే, సాన భీమమ్మ జ్ఞాపకార్థం గ్రామ పెద్దలు సాన జయకర్, ఆంజనే యులు, మారుతి లు 200 టీ షర్ట్స్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత,ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు, విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో 8,9,10 తరగతుల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 02 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి ఆదర్శ పాఠశాలలో 8,9,10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు. దరఖాస్తుల చివరి తేది ఈనెల10కాగ,ప్రవేశపరీక్ష 19న నిర్వహించనున్నట్లు తెలిపారు.వివరాలకు మొబైల్ నంబర్ 9505054697 ద్వారా సంప్రదించాలని కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 2 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని పెద్ద పల్లి డిసిపి బి రామ్ రెడ్డి అన్నారు.సోమవారం బామ్మానాయక్ తండా గ్రామంలో మత్తు పదార్థాల నివారణ, సైబర్ నేరాల, ట్రాఫిక్ నియమాలు, యువత -చెడు వ్యసనాలు, పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లో మత్తు పదార్థాల నివారణ, సైబర్ నేరాల, ట్రాఫిక్ నియమాలు,యువత -చెడు వ్యసనాలు,పై అవగాహనా,గ్రామ ప్రజలతో సమావేశాన్ని పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డి బంజారా ప్రవచనాలుకర్త ఎస్ పి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని సందేశాన్ని ఇచ్చారు.భామ్లా నాయక్ తండా సర్పంచ్ అఖిల అంజినాయక్ సభ ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బసంత్ నగర్,వార్డు సభ్యులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హోలీ పండుగను...

మొదటి పేజీ తరువాయి... స్నానాల కోసం చెరువులు, కాలువలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో ఇతర మతాల వారిని గౌరవిస్తూ, మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యా రంగానికి ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి... నాణ్యమైన ఉన్నత విద్యను అందించి ధర్మపురిని చదువుల తల్లి నిలయంగా మార్చుతానని మంత్రి తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు 15 వార్డులకు 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి తెలిపారు. 2027 లో జరిగే గోదావరి పుష్కరాలకు ఇప్పటికే అధికారులు సుమారు రూ. 944 కోట్లతో అంచనాలు సిద్ధం చేశారని మంత్రి తెలిపారు. పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి ధర్మపురిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి , వైస్ చైర్మన్ ఇందారపు రామన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దినేష్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి



కరీంనగర్ మార్చి 02 : రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ప్రజలకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సౌహార్దానికి, సోదరభావానికి ప్రతీక అని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో చట్టబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కమిషనరేట్ పరిధిలో కింది సూచనలు జారీ చేశారు.

ముఖ్యమైన ఆదేశాలు:

పర్యావరణ హిత హోలీ: చర్మం మరియు కళ్లకు హాని చేసే రసాయనిక రంగులను కాకుండా, సహజ సిద్ధమైన రంగులను మాత్రమే వాడాలి.

అంగీకారం తప్పనిసరి: ఇతరుల అనుమతి లేకుండా వారిపై రంగులు లేదా నీరు చల్లడం నేరం. మహిళలు, వృద్ధులు మరియు పిల్లల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి. బలవంతంగా రంగులు పూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయి.

రోడ్డు భద్రత ట్రాఫిక్: మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రింక్ అండ్ డ్రైవ్ ) పూర్తిగా నిషేధం. మోటార్ సైకిళ్లపై ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగం, స్టంట్లు చేసే వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

అశ్లీలత మరియు వేధింపులు: హోలీ సాకుతో ఈవ్-టీజింగ్ లేదా మహిళలను వేధించే వారిపై నిఘా ఉంచడానికి ప్రత్యేక పోలీసు బృందాలను (షి టీమ్స్ ) మోహరించారు.

శబ్ద కాలుష్యం: అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్స్ వాడకూడదు. నిర్ణీత శబ్ద పరిమితులను మించరాదు.

సోషల్ మీడియా నిఘా: సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేసినా, మతపరమైన ఉద్రిక్తతలు పెంచే పోస్టులు పెట్టినా ఐటీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారు.

నిర్వాహకులకు సూచన: హోలీ కార్యక్రమాలు నిర్వహించే వారు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి పొందాలి.

అత్యవసర సహాయం: వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా లేదా అత్యవసర సహాయం కావాలన్నా వెంటనే 'డయల్ 100' కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కమిషనర్ కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితమైన హోలీ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# వేములవాడ దర్గా అంశంలో హైకోర్టు తీర్పును అమలు చేయండి

**-కూల్చిన చోటనే దర్గాను పునర్ నిర్మాణం చేయండి..వక్ఫ్ బోర్డు సూచనలు పాటించండి**

**-సిరిసిల్ల కలెక్టర్ కు, ఎస్పీకి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ లేఖ ద్వారా విజ్ఞప్తి**

**-ఒవైసీ పంపిన లేఖను కలెక్టర్, ఎస్పీకి అందజేసిన గులాం అహ్మద్ హుస్సేన్**



సిరిసిల్ల, కరీంనగర్, మార్చి 02:- వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగ ణంలో నెలకొని ఉన్న 800ఏండ్ల పురా తన దర్గా హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని, దర్గాను కూల్చిన చోటనే పునర్ నిర్మాణం చేయాలని, వక్ఫ్ బోర్డు సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ కు, ఎస్పీ కి, సోమవారం లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈమేరకు అసదుద్దీన్ ఒవైసీ పంపించిన లేఖను ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సిరిసిల్ల కు చేరుకొని, ఫిర్యాదు లేఖను కలెక్టర్, ఎస్పీలకు అందజేశారు. దర్గాకు సంబంధించి 2026, డబ్ల్యు.పి. నం. 6246 హైకోర్టు ముందు ఇచ్చిన హామీకి, ప్రభుత్వం కట్టుబడి వుండాల న్నారు. హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ వివరాలు, ఆదేశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దర్గా హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ చుట్టూ అక్రమంగా కంచె వేయడం, బారికేడింగ్ చేయడాన్ని సవాలు చేస్తూ మొహమ్మద్ నజీమా హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ దర్గా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉందని పిటిషన్ లో పేర్కొన్నారు.ఫిబ్రవరి 26న హైకోర్టు ముందు విచారణకు వచ్చిందని, ఇదే రోజున స్టాండింగ్ కౌన్సిల్ తరపున వాదనలు వినిపించి, విచారణ సమయంలో, ప్రభుత్వ గవర్నమెంట్ ప్లీడర్ కోర్టుకు హామీ ఇచ్చారన్నారు. దాని ఆధారంగా దర్గాకు సంబంధించి ఎటు వంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని ఆదేశిస్తూ కోర్టు ఒక ఉత్తర్వు జారీ చేయడానికి సంతోషించిందన్నారు. జి.పి ఇచ్చిన హామీని ఉల్లంఘించే ఏదైనా చర్య కోర్టు ధిక్కారానికి లోనవుతుందని లేఖలో పేర్కొన్నారు. దర్గా అంశంలో హైకోర్టు జారీ చేసిన నిర్దిష్ట ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని, తక్షణమే అట్టి ఆదేశాలను నిర్ధారించి, అమలు చేయాలని ప్రత్యేకంగా, దర్గా హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి ఎటువంటి చర్య తీసుకోకుండా చూసుకోవాలని కలెక్టర్, ఎస్పీని కోరారు. స్థానభ్రంశం లేదా కూల్చివేత, ఆవరణలో మార్పు లేదా నిర్మాణం, ఇప్పటికే ఉన్న ఏదైనా నిర్మాణం లేదా పవిత్ర వస్తువు తొలగింపు అంశంలో హైకోర్టుకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. దర్గా ముతవల్లి, దొడ్డి దారిన ఇచ్చిన లేఖ చెల్లుబాటు కాదని, ముతవల్లి తన పరిధి, హద్దులు దాటి, నిబంధనలు ఉల్లంఘించి ఇచ్చిన లేఖపై కఠిన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.

# బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 2 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తివివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింతచేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదు దారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# కమనీయం రమణీయం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం

**-ఓడిబియ్యం సమర్పించిన మహిళలు**
**-స్వామివారికి పంచామృత అభిషేకాలు**
**-ఆలయ కమిటీ, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ప్రతి సవత్సరం వార్షికంగా అతిపురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హోలికి ముడు రోజుల ముందు నుండి ప్రారంభమైయి.అంగ రంగ వైభవంగా జరుగుతాయి.సోమవారం గ్రామస్తులు దాతల సహకారం తో దేవలయకమిటీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి కళ్యణం ఎర్పాట్లు చేయగా ఖానపుర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి అగమ నరసింహామూర్తి చార్యులుల కరకముల చే స్వామి వారి కళ్యణం జరిగింది. ముడు రోజులుగా స్వామి వారి అలయంలో లోక కళ్యణం కోసం జరుగుతున్న యజ్ఞం పుర్ణహృతి చేశారు. అనతరం అలయంలో అలయ బలి హరణ కార్యక్రమం నిర్వహించారు. అనతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో బజాబజంత్రిలతో ఎదుర్కొంటూ మండపంలో పంచామృత అభిషేకం నిర్వహించి వేదమంతుడు చరణ మధ్య ,కల్యాణ మండపంలో కోలువుదిర్చి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మలకు కళ్యణం నిర్వహించారు. కళ్యణం అనతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించుకున్నారు. దేవలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలయం వేంకటేశ్వరస్వామి వారిని భక్తులులు ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,యామపుర్ సహకార సంఘ మాజీచైర్మన్ అంకతి రాజన్న, మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ,మాజీ ఎంపిటిసి లు దేశేట్టి మమత,పెంట లక్ష్మీ,అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు,మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు,సాముజి నవిన్ చార్యులు ,నాయకులు సున్నం సత్యం,పెంట లింబద్రి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్,పోతరాజు శివరాజం ,దేశేట్టి రాజరెడ్డి,గుజ్జె గంగాధర్, లోక సురేష్,అరె రమేష్,గుమ్మల నరేష్,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, అలయకమిటీ అధ్యక్షుడు కోబ్బజి లక్ష్మీ నర్సయ్య,ఉపాధ్యక్షుడు రాదరపు రవి,కోశాధికారి అరె లింగరెడ్డి,రైటర్ రెడ్డవేన లక్ష్మీ నర్సయ్య, బస మల్లేశ్,కుమ్మరిపెల్లి నరేష్, నలిమేల రాజేంధర్,వనతడుపుల శ్రీనివాస్,నాంపల్లి గణేష్,అకు రాజేశ్, మైలరపు గంగారాం, అల్లకోండ కిషన్,గుగ్లవత్ రాజేంధర్,బర్కం రాజగంగారాం,అకు చిన్న రాజం, మంగ్లారపు వినోద్,సుద్దాల రెడ్డి భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 2 :** దేశంలోని ఓసిల స్థితిగతులను అధ్యయనం చేసి అగ్రవర్ణాల్లోని పేదలను ఆదుకోవడానికి జాతీయ స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల దేవిశ్రీ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసీ జేఏసీ నేతలు కిషన్‌రెడ్డి,రాజన్నలు మాట్లాడుతూ ఓసిల్లో చాలా వరకు పేదలున్నారని,వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, గత 14 ఏళ్లుగా శాంతియుతంగా పోరాడుతున్నామని,కేంద్ర ప్రభుత్వం అలోచించి 10 శాతం ఈడబ్ల్యూఎస్ అగ్రవర్ణాల కోసం అమలుచేసిందన్నారు. రాష్ట్రంలో 21 శాతం ఓసిలున్నారని,మాకు రిజర్వేషన్ల ఫలాలు అందడం లేదన్నారు. దేశంలో అగ్రవర్ణాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక అసమానతాలను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని కిషన్ రెడ్డి,రాజన్నలు డిమాండ్ చేశారు. రాజకీయ పరంగా జనరల్ కేటగిరికి కేటాయించిన రిజర్వేషన్లలో కేవలం ఓసిలు మాత్రమే పోటీచేసే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఓసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో గతనెల 23న న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నా విజయవంతం అయిందని చెబుతూ దీంతో కేంద్రంపై ఒత్తిడి పెంచామని కిషన్ రెడ్డి,రాజన్నలు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని,ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారిలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని,నిబంధనల మేరకు సర్టిఫికెట్లు జరిచేయాలనీ రెవెన్యూ అధికారులకు వారు సూచించారు. ఆనాడు 10 ఏళ్ల కోసం అమలు చేసిన రిజర్వేషన్లు 75ఏళ్ళు దాటినా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు స్వార్థ రాజకీయాలకోసం పెంచుతువస్తున్నాయని,దీంతో ఓసిలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .వ్యవసాయరంగాన్ని ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేయాలనీ, ప్రభుత్వాలు ఈ దిశలో ఆలోచించాలన్నారు. ఈడబ్ల్యూఎస్ సరిఫికెట్ ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచుతూ ఐదేళ్ళ కాలపరిమితితో కూడిన సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు .రైతులకు ప్రమాద భీమా వయస్సును 70 ఏళ్లకు పెంచి ఇన్సూరెన్స్ వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని వారు సూచించారు. ఓసి వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకు ఓసి వర్గాల్లోని యువత,మహిళలు రైతులు,ఉద్యోగులు ముందుకు రావాలని కిషన్ రెడ్డి, రాజన్నలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోప్పెర వెంకట్ రెడ్డి, ఓసీ నేతలు పుల్లూరి సత్యనారాయణ, దేవరశెట్టి జనార్ధన్, బండారి చంద్రశేఖర్, సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాలం ఒడిలో పుస్తకం అంకితం



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 2 :** ప్రముఖ కవయిత్రి రుద్రమా సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షురాలు డా. చిందం సునీత రచించిన కాలం ఒడిలో కవితా సంకలనాన్ని సోమవారం జగిత్యాలలో విద్యావేత్త, రచయిత ఎంవి.నర్సింహారెడ్డి కి అకింతమిచ్చి అందజేశారు. సాహిత్యం సమాజ హితాన్ని కోరాలని నర్సింహారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు ఉన్నారు.

## మార్కేండేయ ఆలయంలో చైర్‌పర్సన్ పూజలు



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 2 :** జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కేండేయ ఆలయాన్ని సోమవారం జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారు. స్థానిక కౌన్సిలర్ మానపురి పవిత్ర మహేష్,పద్మశాలి సేవ సంఘం,జగిత్యాల వారు చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం 24వ వార్డును సందర్శించి వార్డులో పారిశుధ్య,అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. వార్డులలో పారిశుధ్య పనులకు మొదటి ప్రాధాన్యతగా తీసుకొని ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా సేవలు అందించాలాని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మానపురి పవిత్ర మహేష్, పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, బోగ రాజు, కొక్కుల ప్రభాకర్, వేముల శంకర్, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, మ్యాన శబరీ, సాంబారి కళావతి తదితరులున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మెట్‌పల్లి ఆర్డీఓ



**చురకలు విలేకరి,జగిత్యాల ప్రతినిధి,మార్చి 2 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మెట్ పల్లి డివిజన్ ఆర్డీవోగా నూతన బాధ్యతలు స్వీకరించిన జి.నరసింహరావు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని,ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని, రెవెన్యూ సంబంధిత సమస్యలను సమయానికి పరిష్కరించాలని,జిల్లా అభివృద్ధికి పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

## నేడు కోటేశుని ఆలయం మూసివేత



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,మార్చి 02 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి శైవ క్షేత్రం చంద్రగ్రహణం సందర్బం గా మంగళవారం ఉదయం 9,గంటలకు మూసివేస్తున్నట్లు తదుపరి సంప్రోక్షణ అనంతరం మార్చి,04 బుధవారం ఉదయం7, గంటలకు ప్రత్యేక పూజలు అభిషేకం తర్వాత భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించబడుతుందని ఆలయకార్యనిర్వాహణాధికారి చైర్మన్,అర్చకులు ప్రకటించారు. ఈ విషయంలో భక్తులు సహక రించాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 2 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారుల ను పరిష్కరించే విధంగా చర్యలు తీసు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్,జగిత్యాల,కోరుట్ల, ఆర్డీవోలు మధు సూదన్,జీవాకర్ రెడ్డి,జెడ్పిసి ఓ గౌతమ్‌రెడ్డి,డిఆర్‌డిఓ రఘువరన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి బ్రాండ్... గంగన్న ట్రెండ్

**-పట్టణాభివృద్ధిపై స్పెషల్ ఫోకస్**
**-సమస్యల పరిష్కారమే ఎజెండా**
**-చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మార్క్**
**-ప్రమాణస్వీకారం మరుక్షణం నుంచే పని షురూ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చ్ 02 :** కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్‌గా కొలువుదీరిన తిరుమల వసంత గంగా ధర్ తమదైన పనితీరుతో పట్టణ ప్రజల ను ఆకట్టుకుంటున్నారు.ఇలా ప్రమాణ స్వీకారం చేశారో లేదో అలా వార్డుల పర్యటన మొదలుపెట్టారు. పట్టణంలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ముందడుగు వేస్తున్నారు.పట్టణ ప్రజలకు సేవ చేయడమే భాగ్యంగా తమకు చైర్ పర్సన్ పదవి లభించిందని అంటున్నారు.ఆ మేరకు ప్రజలకు అండదండగా ఉంటూ...పట్టణాభివృద్ధి ఎజెండాగా ముందుకెళతామని చెబుతున్నారు.జువ్వాడి సోదరుల ఆశీస్సులతో...పురప్రముఖుల సహాయ సహకారాలతో...పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆ మేరకు పట్టణాభివృద్ధికి సహకరించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**రాజకీయ ప్రస్థానం...**

మొదటినుంచి కూడా సౌమ్యుడిగా ముద్రపడ్డ తిరుమల గంగాధర్ జువ్వాడి బ్రాండ్‌గా ముద్రపడ్డారు.ఒకటి కాదు రెండు కాదు 35సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నిస్వార్థంగా సేవలందించారనే పేరుంది.దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ప్రధాన అనుచరుడిగా మొదలైన తిరుమల గంగాధర్ రాజకీయ ప్రస్థానం తొలుత కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐతో ప్రారంభమైంది. 1993-1999 కాలానికి ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా కొనసాగారు. 2005లో తొలిసారిగా కౌన్సిలర్‌గా పోటీచేసి ఓడిపోయారు.తదనంతరం 2010లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా సేవలందించారు.2012లో ఓటింగ్ ద్వారా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించారు.2014లో కౌన్సిలర్‌గా పోటీ చేసి విజయం సాధించారు. 2016 నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో ఆయన సతీమణి తిరుమల వసంతను కౌన్సిలర్ గా గెలిపించారు.అదే క్రమంలో ఈసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు మహిళా రిజర్వేషన్ కావడంతో మళ్లీ ఆమెను బరిలోకి దింపి గెలిపించారు.అయితే తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు... జువ్వాడి కుటుంబంతో ఉన్న అనుబంధం... ముఖ్యంగా పట్టణ ప్రజలతో ఉన్న మంచి సంబంధాలు వెరసి కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం వరించింది.పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ,సహనం...ప్రజాసేవ పట్ల అంకితాభావం ఉంటే ఇలాంటి పదవులు నల్లేరు మీద నడక అనేది తిరుమల గంగాధర్ రాజకీయ ప్రస్థానం రుజువు చేస్తోంది.

**సన్మానాల పరంపర..**

కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్‌గా తిరుమల వసంత గంగాధర్ పేరు ప్రకటించగానే సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిసింది. ఏండ్లకు ఏండ్లు పార్టీ కోసం తండ్లాడిన తిరుమల గంగాధర్‌కు న్యాయం జరిగిందనే చర్చ మొదలైంది. జువ్వాడి బ్రదర్స్ సరైన నిర్ణయం తీసుకున్నారని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక కులమతాలకు అతీతంగా.. వర్గ విభేదాలకు తావు లేకుండా తిరుమల వసంత గంగాధర్‌ను సన్మానించేందుకు క్యూ కడుతున్నారు. ప్రమాణ స్వీకారం జరిగి 15 రోజులు కావొస్తున్నా... ఇప్పటికీ సన్మానాల పరంపర కొనసాగుతోందంటే గంగన్న ట్రెండ్ ఇట్టే అర్థమవుతుందని అంటున్నారు అనుచరులు.

**మెగాస్టార్ టైటిల్.. అందరివాడు గంగన్న**

నొప్పింపక తానొవ్వక అనే రీతిలో పట్టణ ప్రజలందరితో సన్నిహితంగా మెలుగుతూ సౌమ్యుడిగా ముద్రపడ్డ తిరుమల గంగాధర్ క్రేజ్ అంతా ఇంతా కాదు.కరడుగట్టిన కాంగ్రెస్ వాది. అయినా కూడా పార్టీలకు అతీతంగా కార్యకర్తలు,నాయకులు వచ్చి ప్రత్యేకం గా సన్మానిస్తున్నారు. ఇదంతా చూసి మెగాస్టార్ చిరంజీవి సినిమా టైటిల్ అందరివాడు మా గంగన్నకు కరెక్ట్‌గా సూటవుతుందని సంబరపడుతున్నారు ఆయన అభిమానులు.చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే గంగన్న...అందరి సహకారంతో పట్టణాభివృద్ధిలో ట్రెండ్ సెట్ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**నా బండెక్కి వచ్చేత్తా పా...**

పదవి రాకముందు ఒక లెక్క... పదవి వచ్చాక మరొక లెక్క అని హద్దు మీరడం లేదు తిరుమల వసంత గంగాధర్. ఇదివరకు ఎలా ఉన్నారో... ఇప్పుడు మున్సిపల్ చైర్ పర్సన్‌గా కొలువుదీరాక అంతే సింపుల్‌గా ఉంటున్నారు.వార్డుల పర్యటనల్లో భాగంగా ఎవరు పిలిచినా...నా బండెక్కి వచ్చేత్తా పా అంటూ తన పాత ద్విచక్ర వాహనంపైనే బయలుదేరు తున్నారు. గంగాధర్ తన సతీమణిని బండెక్కించుకుని అలా వెళుతుంటే వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ముచ్చటపడుతున్నారు అభిమానులు.

**పని షురూ..**

చైర్ పర్సన్‌గా ఇలా ప్రమాణ స్వీకారం చేశారో లేదో అలా పని షురూ చేశారు తిరుమల వసంత గంగాధర్.ఆయా వార్డుల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ఆయా విభాగాల అధికారులకు దిశానిర్దేశం చేస్తూ పనులు పూర్తయ్యేటట్లు చొరవ తీసుకుంటున్నారు.ఈ క్రమంలో అయిలాపూర్ రోడ్డు ఉదంతం చర్చానీయాంశమైంది.కొన్నేళ్ల కిందట తవ్విన అయిలాపూర్ రోడ్డును ఎవరూ పట్టించుకోకపోవడంతో... దుమ్ము ధూళితో అక్కడి ప్రజలు,వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.అయితే తాజాగా 9వవార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన ఎడ్ల జలజ రమేశ్ చొరవతో చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మోక్షం కల్పించారు. ఆగమేఘాల మీద రోడ్డు పని పూర్తి చేయించారు.దీంతో అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాణ స్వీకారం చేసిన 15రోజుల్లోనే మెరుగైన పనితీరు కనబరుస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇదేవిధంగా మున్ముందు కూడా పట్టణాభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు పట్టణ ప్రజలు.

## పెన్షనర్లకు సత్వర సేవలు అందిస్తాం



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 2 :** పెన్షనర్లకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు సత్వర సేవలు అందిస్తామని జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారి ఎస్. మధుకుమార్ అన్నారు. సోమవారం జిల్లా ట్రెజరీ అధికారిగా ఎస్. మధు కుమార్ పూర్తి ఆదనపు పదవీ భాద్యతలు స్వీకరించిన సందర్బంగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్బంగా జిల్లా ట్రెజరీ అధికారి మాట్లాడుతూ గతం లో టీఎన్జీవో, రెవిన్యూ ఉద్యోగుల నేతగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ప్రస్తుతం పెన్షన ర్ల జిల్లా అధ్యక్షులుగా పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను అభినందించారు. అనంతరం పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో టీ ఎన్జివో నేతగా పని చేసిన మధు కుమార్ జిల్లా ట్రెజరీ అధికారిగా పదవీ భాద్యత లు స్వీకరించడం జిల్లా ట్రెజరీ ఉద్యోగులకు గొప్ప అండ అన్నారు.ఏ. టి. వో మయూరి,ఎస్. టి. వో. లు గణేష్, విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రవిలు ఉద్యోగులకు, పెన్షనర్ల కు విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు, నాయకులు ఎం. డి. యాకూబ్, ఎం. డి. వజీర్,పబ్బా శివానందం,సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఎక్బల్, రజాక్, గంగాధర్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 2 :** కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నగర్‌లో కంద్లే వంశీయులు అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంతంలో నూతన దేవాలయాన్ని నిర్మించారు.ఈ దేవాలయం లో సోమవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి శ్రీశివపార్వతుల విగ్రహాలను వేద మంత్రోచ్చారణల నడుమ అంగరంగ వైభవంగా ప్రతిష్టాపించారు.ఈ కార్యక్రమాన్ని పూజారులు శ్యామ్ సుందర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించగా విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు ఈ పూజా కార్యక్రమంలో విశ్రాంత మున్సిపల్ కమిషనర్ కంద్లే గంగారాం కౌన్సిలర్లు తెడ్డు శ్రీజ విజయ్ సురేందర్ 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బలిజ రాజారెడ్డి గంగాధర్ సురేష్ నరేష్ రాజేష్ రవి అనిల్ పవన్ ఉమేష్ తదితరులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై కృషి




**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మార్చి 2 :** మెట్‌పల్లి మండల కోనరావు పేట గ్రామాల్లో సోమవారం గ్రామసభ మరియు ప్రజా బాట కార్యక్రమన్ని గ్రామస్తుల మధ్య నిర్వహించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ ప్రజా బాట కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు పాల్గొనగా పలు గ్రామ సమస్యల పై చర్చించి అధికారుల సలహా సహకరాలతో ఏప్పట్టిక పుడు సమస్యల పరిష్కారనీకై కృషి చేస్తామన్నారు.ఇందులో సర్పంచ్ మారు గంగారెడ్డి,కార్యదర్శి రాణా ప్రతాప్,అంగన్వాడీ సిబ్బంది,గ్రామస్తులు ఉన్నారు.

# ఏవో గణేష్‌పై వీణవంక రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు

**-ఎరువుల దుకాణదారుల తో కుమ్మక్కైన ఏవోపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి**



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 02 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండ లం వీణవంక గ్రామానికి చెందిన రైతులు సోమవారం గతకొద్ది నెలలుగా గణేష్ సరియైన సమయానికి విధులకు రావడం లేదు వచ్చినా కూడా కొంతసేపు ఉండి వెళ్లిపోతున్నాడనీ రైతులకు అందుబాటులో ఉండకుండా చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వ్యవసాయ దారులను పట్టించుకొవడం లేదు వ్యవసాయానికి సంభందించిన ధరఖాస్తులు స్వీకరించకుండా వాటి సమస్య పరిష్కారం చేయకుండా చాలా భాదలకు గురి చేస్తున్నాడు వీణవంక గ్రామాలో గల ఎరువుల దుకాణాదారుల తో వత్తాసు పలుకుతు వారితో కుమ్మక్కై యూరియా డి.ఏ.పి మరియు ఇతర ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తు న్నారని,రైతులు గత డిసెంబర్ నెలలో డి.ఏ.పి విషయంలో ధర 1350రూ.. ఉండా 1450 రూ.ధరలకు అమ్ముతు న్నారని చెప్పిన పట్టించుకోవడం లేదు సమయానికి అందుబాటులో ఉండటం లేదు "ఫోన్ ఎత్తడం లేదు. నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నాడని రైతుల పేర్కొన్నారు.ఫిర్యాదు చేసిన రైతులు నీల శ్రీనివాస్, కంకల సంతోష్, కూచనపల్లి గణేష్ కూచనపల్లి కుమారస్వామి, రెడ్డి రాజుల సంపత్, రైతులు పాల్గొన్నారు.

**ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంపై కలెక్టర్ ఫిర్యాదు**

ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణం పై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో వీణవంక రైతులు రైతులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అండర్ టెక్ నడిపిస్తున్న ఆగ్రో సేవా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా తన ఇష్టం వచ్చినట్టుగా ప్రైవేట్ దుకాణం లాగా రైతులు ఎరువులు కొన్నప్పుడు రసీదులు ఇవ్వకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నాడు.యూరియా విషయం లో 80 సంవత్సరాలు వృద్ధులను ఇబ్బందుల గురిచేశాడు.ధరల పట్టిక ఏర్పాటు చేయలేదు.ప్రభుత్వం ప్రతి ఎరువుల దుకాణం ముందు ఎరువులపై ఫిర్యాదుదారులు చేయడానికి ఫోన్ నెంబర్‌తో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించిన పట్టించుకోవడం లేదు. ఏవోకు ఫిర్యాదు చేసిన దిక్కున చోటు చెప్పుకోమని రైతులతో అనడంతో ఈరోజు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని రైతులకు తెలిపారు.

## సిరిసిల్లలో అంతర్ మదనంలో పడింది

# బిఆర్ఎస్ పార్టే...కాంగ్రెస్ పార్టీ కాదు

**-పత్రికలకు భావ స్వేచ్ఛ ఉంది**
**-రాజకీయ ఎత్తుగడలో రాయడం ఓ భాగం కావచ్చు**
**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 02 :** సిరిసిల్ల నియోజకవర్గం లో అంతర్ మదనంలో పడింది కాంగ్రెస్ పార్టీ కాదని బిఆర్ఎస్ పార్టే నని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వివిధ యూట్యూబ్ ఛానల్‌లో కాంగ్రెస్ పార్టీపై వచ్చిన వార్త కథనాల గురించి విలేకరులు అడిగినా పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.ఇటీవల సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల శైలిని పరిశీలించి నట్లయితే సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కేవలం సిరిసిల్లలోనే ఉండి రాష్ట్రంలో ఎక్కడ పర్యటించలేదని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయుమని అడగలేదనిపి ఒక్కు పార్టీ కార్యకర్తకు అండగా ప్రచారం చేయలేదని ఆయన నాసీటు పదిలంగా ఉండాలి నేను పదిలంగా ఉండాలి నా రాజకీయ భవిష్యత్తు పదిలంగా ఉండాలి అనే రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల యొక్క భవితవ్యం పక్కన పెట్టి తన స్వలాభం కోసం పనిచేస్తున్నాడు అనేది తేటతెల్లమైందన్నారు,ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అహంకారం ఎట్లా ఉండేది అంటే కుక్కను తన చెప్పును నిలబెట్టిన గెలుస్తుందనే అహంకారం ఉండేదన్నారు .సిరిసిల్లలోనే పంటా సిరిసిల్లలోనే ఇల్లు కట్టుకుంటా అన్నోడు ఎన్నడూ నిదురపోయినా పాపాన పోలేనోడు మొన్నటి మునిసిపల్ ఎన్నికల్లో ఐదు రోజులు నిద్ర పోయిండు.ఇల్లు ఇల్లు గల్లి గల్లి తెలువని నోడు ఓట్ల కోసం ఇల్లు ఇల్లు గల్లిగల్లి తిరిగిండు కడుపులో తలపెట్టిండు కాళ్లకు దండాలు పెట్టిండు పదేండ్లు మంత్రిగా ఉండి ఆక్రముగా సంపాదించిన సొమ్మును ఓటుకు పదిహేను వేల రూపాయలు పంచి ఏ విధంగా ఓట్ల కోసం ఖర్చు పెట్టిండో మీ అందరికీ తెలుసనని కేకే మహేందర్ రెడ్డి అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల కోసం ఆయన ఆగ మేఘాల మీద ఇంటింటికి తిరిగి ఆయన ఉనికిని ఆయన్ని ప్రశ్నా ర్థకంగా చేసుకున్నాడని ఆయన విమర్శించారు.కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులు తమ మూడు శాసనసభ నియోజకవర్గాలను పదిలంగా ఉంచు కోవాలని చూస్తున్నారని వారి కోటలకు బీటలు పారే రోజులు దగ్గరపడుతున్నా యని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సింది వారు పార్టీని బాగుపరచుకోవాల్సింది వారన్నారు పత్రికలకు భావ స్వేచ్ఛ ఉంది కొందరు వ్యక్తిగతంగా విలేకరులు రాజకీయ ఎత్తుగడలతో రాయడం ఓ భాగం కావచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు,వచ్చే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రభావం పడుతుందని విలేకరుల ప్రశ్నించగా అది బిఆర్ఎస్ పార్టీ పైనే ప్రభావం చూపుతుందన్నారు,విలేఖల సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి గుర్రాల రాజిరెడ్డి,మండే శ్రీని వాస్ యాదవ్,మధుసూదన్ రెడ్డి మూర్తి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**-మాజీ స్పీకర్ కు నివాళ అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 02 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళు లు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ చేయించి కృతజ్ఞత చాటుకున్న "మల్లు గారి"



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 02 :** కంటివ్యాధితో బాధపడుతున్న ఓ జర్నలిస్టు మిత్రునికి కంటి ఆపరేషన్ చేయించి ఓ ప్రజా ప్రతినిధి కృతజ్ఞత చాటుకు న్నారు.చాలా కాలంగా కంటి వ్యాధితో బాధపడుతున్న జర్నలిస్టు మిత్రుడు గంభీరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రహీంభాయ్ ఆర్థిక పరిస్థితి బాగు లేక కంటి ఆపరేషన్ అత్యవసరమైనప్పటికీ చేయించుకోలేకపోయాడు. ఈ విషయం తెలుసుకున్న గంభీరావుపేట గ్రామసర్పంచ్ మల్లుగారి పద్మ ఆమే భర్త నర్సయ్య సార్ వెంటనే స్పందించి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విణి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి,డాక్టర్ అభినయ్ ల వద్దకు సోమవారం రహీంను తీసుకువెళ్లి మాట్లాడి పరీక్షలు చేయించారు. అనంతరం కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ స్పందన కంటికి ఆపరేషన్‌ను సక్సెస్ చేశారు.ఆపదలో ఉన్నవారికి అప్పునిగా దగ్గర ఉండి నర్సయ్యసార్ గంభీరావుపేట మండల ఎస్ ఎస్ కేబుల్ విలేఖరి రహీం బాయికి కంటి ఆపరేషన్ చేయించి నందుకు రహీంతో పాటు అతని కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట జర్నలిస్ట్‌లు అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జి సత్యనారాయణ స్వామికి డాక్టర్ అభినయ్‌కి కంటి వైద్య నిపుణురాలు స్పందనకు నర్సయ్యసార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ

**-గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన**



**చురకలు ప్రతినిధి,వీణవంక మార్చి 02 :** వీణవంక మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో సోమవారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ..తెలంగాణలో గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టిందని,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు,పాలు,పౌష్టికాహారం,బాలామృతం,కురుకురేలను అందిస్తూ, మహిళ ల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని,గర్భిణీ మహిళలు,బాలింతలు, పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు అందించాలని,అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకొని,ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని, ప్రీస్కూల్ పిల్లలకు ఏకరూపు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ కార్యదర్శి యశోద,అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం,ఆశాలు, ఆయాలు,గర్భిణీలు,బాలింతలు,ప్రీస్కూల్ పిల్లలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు హోలీ పండుగ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 2 :** కమాన్‌పూర్ మండల కేంద్రం లో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు హోలీ పండుగ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి విద్యార్థులు రంగులు చల్లుకొని ఆనంద డోలాలు విల్లగురిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి విద్యార్థుల యొక్క జీవితాలు కూడా కలర్ ఫుల్‌గా సాగాలని కొనియాడారు అనంతరం విద్యార్థి విద్యార్థులు ఒకరికొకరు రంగులు పూసుకుని ఆనందాన్ని పంచుకున్నారు.మనలో ఉన్నటు వంటి అహాన్ని విడనాడి సంతోషమైన జీవితాలను గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజమణి భూలక్ష్మి గౌతమి సుమ ప్రియాంక నాగరాణి చామంతి రజిత పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలి : రాహుల్ గాంధీ

**-వికారాబాద్‌లో ముగిసిన ఏపీ,తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం**
**-రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిసిన వరంగల్ డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్**



**చురకలు ప్రతినిధి,వరంగల్,మార్చి 02 :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల పది రోజుల శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది.వికారాబాద్‌లోని హరిత వ్యాలీ రిసార్ట్స్‌లో ఫిబ్రవరి 21 నుండి మార్చి2 వరకు జరిగిన ఈ శిబిర ముగింపు కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేత,పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. రాహుల్ గాంధీ వారితో ప్రత్యేకంగా ముచ్చటించి,పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్నారు.

**శిక్షణ శిబిరంలో రాహుల్ గాంధీ సందేశం**

డీసీసీ అధ్యక్షులను ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు.“డీసీసీ అధ్యక్ష పదవి అనేది కేవలం అధికారం కాదు, అదొక గొప్ప బాధ్యత.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య మీరు వారధిలా ఉండాలి.నిరంతరం ప్రజల పక్షాన నిలబడి,వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలి”అని ఆయన దిశానిర్దేశం చేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు అండగా నిలవాలన్నారు.రాజ్యాంగ విలువులకు భంగం కలిగించే శక్తులను ఎప్పటికప్పుడు ఖండించాలన్నారు. అహింస, ప్రేమతో కూడిన గాంధేయ మార్గంలో నడుస్తూ ప్రజల మనసు గెలవాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం రక్తం చిందించే ప్రతి కార్యకర్తకు అధ్యక్షులు అండగా ఉండాలి.వారితో ప్రేమగా మెలుగుతూ సమన్వయం చేసుకోవాలని,మహిళల అభివృద్ధికి పాటుపడుతూ,వారికి పార్టీలోనూ, సమాజంలోనూ తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల పాల్గొన్నారు. అలాగే ఏఐసీసీ ఇన్చార్జిలు మీనాక్షి నటరాజన్, మాణిక్యం ఠాగూర్,ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్,సచిన్ సావంత్,పలక్ వర్మతో పాటు రెండు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కేకే మహేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎలారెడ్డిపేట మార్చి 02 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో రేవంత్ రెడ్డి మిత్ర మండలి అధ్యక్షులు గూడ విజయ రెడ్డి సోదరులు కోరుట్లపేట ఉపసర్పంచ్ గూడ నారాయణ రెడ్డి ద్వితీయ కుమారుడు నూతన వధువరులు శ్రావణ్ రెడ్డి-శ్రావణిలను సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు, నిండునూరేళ్ళు చిలుకా గోరింకల కళకాలంకలిసి జీవించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,ఏఎం సి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి గుర్రాల రాజిరెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్ పడిగెల రవిగుప్తా,తిమ్మాపురం ఉపసర్పంచ్ దేవేందర్ విశ్వనాథం గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ దర్గా అంశంలో హైకోర్టు తీర్పును అమలు చేయండి

**-కూల్చిన చోటనే దర్గాను పునర్ నిర్మాణం చేయండి..వక్ఫ్ బోర్డు సూచనలు పాటించండి**
**-సిరిసిల్ల కలెక్టర్‌కు, ఎస్పీకి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ లేఖ ద్వారా విజ్ఞప్తి**
**-ఒవైసీ పంపిన లేఖను కలెక్టర్, ఎస్పీకి అందజేసిన గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి, సిరిసిల్ల, కరీంనగర్, మార్చి 02 :** వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న 800ఏండ్ల పురాతన దర్గా హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ కు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని, దర్గాను కూల్చిన చోటనే పునర్ నిర్మాణం చేయాలని,వక్ఫ్ బోర్డు సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ,రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌కు,ఎస్పీకి,సోమవారం లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈమేరకు అసదుద్దీన్ ఒవైసీ పంపించిన లేఖను ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సిరిసిల్ల కు చేరుకొని,ఫిర్యాదు లేఖను కలెక్టర్, ఎస్పీలకు అందజేశారు.దర్గాకు సంబంధించి 2026,డబ్ల్యు.పి.నం. 6246 హైకోర్టు ముందు ఇచ్చిన హామీకి,ప్రభుత్వం కట్టుబడి వుండాల న్నారు.హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ వివరాలు,ఆదేశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.దర్గా హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ చుట్టూ అక్రమంగా కంచె వేయడం, బారికేడింగ్ చేయడాన్ని సవాలు చేస్తూ మొహమ్మద్ నజీమా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ దర్గా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు.ఫిబ్రవరి 26న హైకోర్టు ముందు విచారణకు వచ్చిందని,ఇదే రోజున స్టాండింగ్ కౌన్సిల్ తరపున వాదనలు వినిపించి,విచారణ సమయం లో,ప్రభుత్వ గవర్నమెంట్ ప్లీడర్ కోర్టుకు హామీ ఇచ్చారన్నారు.దాని ఆధారంగా దర్గాకు సంబంధించి ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని ఆదేశిస్తూ కోర్టు ఒక ఉత్తర్వు జారీ చేయడానికి సంతోషించిందన్నారు.జి.పి ఇచ్చిన హామీని ఉల్లంఘించే ఏదైనా చర్య కోర్టు ధిక్కారానికి లోనవుతుందని లేఖలో పేర్కొన్నారు.దర్గా అంశంలో హైకోర్టు జారీ చేసిన నిర్దిష్ట ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని,తక్షణమే అట్టి ఆదేశాలను నిర్ధారించి,అమలు చేయాలని ప్రత్యేకంగా, దర్గా హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాజా బాగ్ సవార్ చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించి ఎటువంటి చర్య తీసుకోకుండా చూసు కోవాలని కలెక్టర్,ఎస్పీని కోరారు. స్థానభ్రంశం లేదా కూల్చివేత, ఆవరణ లో మార్పు లేదా నిర్మాణం, ఇప్పటికే ఉన్న ఏదైనా నిర్మాణం లేదా పవిత్ర వస్తువు తొలగింపు అంశంలో హైకోర్టు కు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. దర్గా ముతవల్లి,దొడ్డి దారిన ఇచ్చిన లేఖ చెల్లుబాటు కాదని, ముతవల్లి తన పరిధి,హద్దులు దాటి, నిబంధనలు ఉల్లంఘించి ఇచ్చిన లేఖపై కఠిన చర్యలు తీసుకొని,క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.

## రాధమ్మ కుటుంబానికి సర్టిఫికెట్లు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 2 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మృతురాలు రాధమ్మ కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేశారు.మల్యాల రాధమ్మ కుటుంబానికి కృతజ్ఞతగా సర్టిఫికెట్ అందజేత కల్వచర్ల గ్రామానికి చెందిన మల్యాల రాధమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న మానవతా దృక్పథ నిర్ణయాన్ని అభినందిస్తూ, వారికి కృతజ్ఞతగా సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమం లైన్స్ క్లబ్ ఆఫ్ సెటనరీ కాలనీ ఆధ్వర్యంలో, క్లబ్ డైరెక్టర్ మరియు మాజీ జెడ్పీటిసి గంట వెంకట రమణారెడ్డి సమన్వయంతో, సదాశయ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా మాట్లాడిన గంట వెంకట రమణారెడ్డి కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచే చర్యలను ప్రతి కుటుంబం ప్రోత్సహించాలని పేర్కొన్నారు.మల్యాల రాధమ్మ గారి కుమారులు శ్రీనివాస్, గణపతి, రాంశంకర్, కృష్ణమూర్తి మరియు ఇతర కుటుంబ సభ్యులకు సన్మానపూర్వకంగా కృతజ్ఞతా సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీనివాస్,కటా రాజేందర్, సమ్మయ్య తదితరులు హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రజాసేవల్లో పాల్గొనాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 2 :** పదవీ విరమణ అనంతరం ప్రజాసేవలో పాల్గొనాలి అని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్,సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.అటవీ శాఖలో బిట్ ఆఫీసర్ గా సేవలు అందించి పదవి విరమణ పొందిన పల్లె రమేష్ గౌడ్‌ని శాలువతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎస్ అన్వర్ సర్పంచ్ రంగు సత్యగౌడ్ ఆదివారం సన్మానించారు.రిటైర్మెంట్ తర్వాత మీ జీవితం సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ అటవీ శాఖకు మీరు అందించిన సేవలు అభినందనీయం పేర్కొన్నారు. అలాగే కమాన్ పూర్ మండల ప్రజలకు సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,ఉపసర్పంచ్ రఫీక్ వార్డ్ మెంబెర్ పంజా సాయిరాం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్,అబ్దుల్ రఫీక్,మల్యాలమహేష్‌గౌడ్,మహమ్మద్ యూసుఫ్,చాట్లగట్టయ్య,అరెల్లి శ్రీనివాస్,గఫ్ఫార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 2 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మట్ట రమేష్ అనే కానిస్టేబుల్ ఇద్దరు కూతుళ్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి అండర్‌బి 10, అండర్ బి13,అండర్‌బి15 విభాగాలలో జరిగిన పోటీలలో అండర్ బి10 విభాగంలో ట్రినిటీ మోడల్ స్కూల్



విద్యార్థిని ఎం.మిథాలి గోల్డ్ మెడల్ సాధించి,మార్చి 8న హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది.అండర్ బి13 విభాగంలో



ఎం.శ్రీనిత్య రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్,నిర్వాహకులు అభిషేక్ ,మహేందర్ ,సంతోష్, కోచ్ రేగళ్ల రవి తెలిపారు.

# రోడ్డు భద్రతపై చిన్నారుల్లో చైతన్యం..వ్యాసరచన పోటీలతో సందేశం

**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 2 :** జగిత్యాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆఫ్ ఎక్సెలెన్సీ పాఠశాలలో ఆర్టీసీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి.విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. సుమారు 200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు నియమాల పాటింపు, సురక్షిత డ్రైవింగ్ అవసరం, ప్రమాదాల నివారణ, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం వంటి అంశాలపై చక్కటి వ్యాసాలు రచించారు. చిన్నారుల ఆలోచనా విధానం, సామాజిక బాధ్యత పట్ల చూపిన చైతన్యం నిర్వాహకులను ఆకట్టుకుంది.పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం




చేశారు. ప్రథమ బహుమతిని 9వ తరగతి విద్యార్థిని ఎ. వర్షా రాణి అందుకోగా, ద్వితీయ బహుమతిని 6వ తరగతి విద్యార్థి జి. హరి చరణ్, తృతీయ బహుమతిని 6వ తరగతి విద్యార్థి జి. కార్తిక్ అందుకున్నారు. విజేతలను సభికులు హర్షధ్వానాలతో అభినందించారు.కార్యక్రమానికి డిపో మేనేజర్ కె. కల్పన, స్టేషన్ మేనేజర్ బి. రవీందర్ రావు,సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జె. రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యత ను వివరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించ వచ్చని, ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనగల్ల రాజేందర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నారులు ఇప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం వంటి సాధారణ నియమాలను పాటిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని,“మన భద్రత మన చేతుల్లోనే ఉంది” అని స్పష్టం చేశారు.భారతీయ నాగరిక విద్యాసమితి విద్యాసంస్థల అధినేత కాసుగంటి జగదీశ్ చందర్ రావు విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై చైతన్య సందేశాన్ని విస్తరించారు.

# హుజురాబాద్‌లో పీఎం సంసద్ క్రీడా మహోత్సవం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 2 :** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూలు మైదానంలో సోమ వారం ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవంలో భాగంగా క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి మాధవి,ఎంఈఓ శ్రీనివాస్ హాజరయ్యారు.వివిధ మండలాల నుండి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారుల పరిచయం కార్యక్రమం




జరిగింది.వాలీ బాల్,కబడ్డీ,ఖోఖో తో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహిం చారు.క్రీడల్లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన క్రీడాకారులకు విద్యా రంగంలో రిజర్వేషన్ లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. క్రీడలతో దేహ దారుఢ్యం పెరుగు తుందని,పాఠశాల స్థాయి నుండే క్రీడలపై శ్రద్ధ చూపిం చేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు ఈ క్రీడలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,కౌన్సిలర్లు కొలుగురి సుమలత,కౌన్సిలర్ దామెర అనూష అనురాగ్,తూర్పాటి లక్ష్మీ దుర్గ రాజు,కౌన్సిలర్ కొండ ప్రశాంతి మురళి, చైతన్య రెడ్డి,లావణ్య,మోటపోతుల రాకేష్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారయ్య,సెక్రెటరీ అంజన్న, బిజెపి కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్,గంగిశెట్టి రాజు, పైళ్ల వెంకట్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్ జీ ఎఫ్ సెక్రెటరీ చిరుత శ్రీనివాస్,హుజురాబాద్ సివిల్ హాస్పిటల్ బృందం,భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపనకు ముస్తాబైన ఎల్లమ్మ తల్లి విగ్రహం

## -25 లక్షల వ్యయంతో నిర్మించుకున్న దేవాలయం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి2 :** కమాన్ పూర్ మండలం పెంచికల పేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యమైన ఎల్లమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపనకు ముస్తాబయింది. పెంచికలపేట గౌడ కులస్తులు తమ సొంత ఖర్చులతో ఎల్లమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించుకున్నారు. పలువురు దాతల సహకారంతో ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని గ్రానైట్ తో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో శిల్పులచే చెక్కించడం జరుగుతుంది.ఇందులో ఎల్లమ్మ యొక్క తల్లి అయిన మాత విగ్రహాన్ని మరియు వీరముని గౌతముని జమదగ్ని విశ్వముని,పోలముని, వినాయకుడు, పరుశరాముడు, జంపన్న,వీర గౌరా, చిటికలయ్య డొక్కలయ్య చంద్రాల దేవి, విగ్రహాలను నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కు చెందిన







ప్రముఖ కళాకారుడు ప్రసాద్ చేతుల నుండి విగ్రహాలను తయారు చేయించారు.అలాగే ముప్పిడి తోటకు చెందిన సతీష్ గౌడ్ ఆలయం పై పంచరంగుల తో వివిధ చిత్రాలను ఆయన వేయడం జరిగింది. ఇప్పటికే తమకు మోతాదుకు మించి ఖర్చు భారమైందని దీని గాను దాతలు ముందుకు వచ్చి తమ గుడికి సహాయ సహకారాలు అందించాలని గౌడ కులస్తులు పేర్కొంటున్నారు.దీంతో పాటు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ తమ ఆలయానికి నిధులు మంజూరు చేయించాలని గౌడ కులస్తు లు వేడుకొనుచున్నారు.త్వరలోనే ఈ ఆలయాన్ని కి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని రాష్ట్ర మంత్రులను ఎంపీ మరియు మాజీ ఎమ్మెల్యేలను మాజీ ఎంపీపీలను వివిధ పార్టీల నాయకులను ఆహ్వానించడం జరుగుతుందని గౌడ కులస్తులు పేర్కొన్నారు. త్వరలో ప్రతిష్టాపన జరిపేందుకు ఏర్పాట్లను చురుకుగా చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో చెత్తాచెదారం లేకుండా ముందస్తు చదును చేశారు. ఈ ఎల్లమ్మ ఆలయం కమాన్ పూర్ మండలం పెంచికలపేట చెందిన గౌడ కులస్తుల ఐకమత్యానికి నిదర్శనంగా నిలిచింది.



# మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా స్పందన



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, మార్చి 2 :** మెట్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ గా హెచ్.ఎం.స్పందన సోమవారం మెట్పల్లి మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న టి.మోహన్ పదవి విరమణ చేయగా, ఆయన స్థానంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న హెచ్.ఎం స్పందనకు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు.

# బస్టాండ్‌లో బస్ కోసం వేచి చూస్తూ కూర్చున్నట్లే మృతి

**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 2 :** జగిత్యాల బస్టాండ్లో విషాద ఘటన చోటుచేసుకుంది.బస్టాండ్‌లో బస్ కోసం వేచి చూస్తూ సీట్లో కూర్చున్న వ్యక్తి కూర్చున్నట్లే మృతి చెందాడు.జగిత్యాల జిల్లా మల్లాపూర్‌కు చెందిన గంగారాం అనే వ్యక్తి తన భార్యతో కలిసి చికిత్స నిమిత్తం జగిత్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చాడు. చికిత్స పూర్తయ్యాక తిరుగు ప్రయాణం కోసం ఇద్దరూ జగిత్యాల బస్టాండ్‌కు చేరుకున్నారు.ఈ క్రమంలో బస్ కోసం ఎదురుచూస్తూ బస్టాండ్‌లోని సీట్లో కూర్చున్న ఆయన అకస్మాత్తుగా కదలకుండా ఉండటాన్ని గమనించిన తన భార్య అక్కడున్న ఆర్టీసీ సిబ్బంది చెప్పడంతో వెంటనే ఆపందించిన ఆర్టీసీ సిబ్బంది 108 అంబులెన్స్ సిబ్బందితో పాటు పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పరీక్షించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.అనంతరం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. తన కళ్లముందే భర్త మృతి చెందడంతో తన భార్య బోరున విలపించింది.

# వెల్లుల్ల పాఠశాలలో అభినందన కార్యక్రమం




**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మార్చి 2 :** మెట్‌పల్లి మండల వెల్లుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవలే సీఎం కప్ క్రీడాలో రాష్ట్ర, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు సోమవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు జిల్లా స్థాయి కోకో పోటీలో మూడవ స్థానం పొందిన పాఠశాల విద్యార్థు లు నవీన్,అభిలాష్,మిధునాలకు సన్మానం చేసి అభినందించారు.అనంతరం రిపబ్లిక్ దినోత్సవంలో భాగంగా జగిత్యాల్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉత్తమ ఉద్యోగుల సన్మానం కార్యక్రమంలో వెల్లుల గ్రామపంచాయతీ కార్యదర్శి నారా యణను సన్మానం చేసి అభినందనలు తెలిపారు.సర్పంచ్ గూడూరి తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,జీపిఓ నాగరాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి బీజేపీ మండలాధ్యక్షుడి వినతి



**చురకలు విలేకరి,మల్లాపూర్,మార్చి 2 :** ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి చిన్నమలైకి మల్లాపూర్ మండల బీజేపీ మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మల్లాపూర్ మండలంలో అనారోగ్యానికి గురైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయాలని దరఖాస్తులను అందజేయాలన్నారు. అలాగే గోర్రెపల్లి, గుండంపల్లి, మొగిలిపేట గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలికవసతులు,అదనపు తరగతుల నిర్మాణానికి నిధులను కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ నిధుల మంజూరుకు తన వంతుకృషి చేస్తానని హామీ ఇవ్వగా ఆయనకు బీజేపీ మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన నాయకులు శ్రీపాదరావు

**-శ్రీపాద రావు సేవలు మరువలేనివి**
**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 2 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా పనిచేసి స్పీకర్ పదవికి దేశ వ్యాప్తంగా వన్నె తీసుకు వచ్చిన గొప్ప నాయకులు దుద్దిళ్ల శ్రీపాదరావు అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణ కేంద్రంలో శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబం లో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభకు శ్రీపాద రావు స్పీకర్‌గా వ్యవహరించారని గుర్తు చేశారు. స్పీకర్ గా పనిచేస్తున్న సమయంలో ప్రతిపక్ష నేతలకు సైతం సమయం ఇస్తూ స్పీకర్ పదవికి వన్నె తీసుకువచ్చారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీపాదరావు అండగా నిలిచి వారి కష్టాల్లో భాగమయ్యారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి శ్రీపాద రావు చేసిన సేవలు మరువలేని అని మంత్రి పేర్కొన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాల్లో రాణిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. తనలాంటి సామాన్య కార్యకర్తను రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా చేసిన ఘనత శ్రీధర్ బాబు కి దక్కుతుందని మంత్రి తెలిపారు. ధర్మపురి తో నాడు శ్రీపాదరావు కి నేడు మంత్రి శ్రీధర్ బాబుకి విడదీయలేని సంబంధం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారం రామన్న, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివి




**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 2 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు మరువలేనివని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శ్రీపాద రావు జయంతిని సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అదికారులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ నైతిక విలువలు, ప్రజల పట్ల అంకితభావం కలిగిన ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపుపొందారని ఈ సందర్భం గా అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పి వెంకట రమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రవీందర్, శ్రీధర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు "హోలీ" సంబరాలు




**చురకలు విలేఖరి, కరీంనగర్, మార్చి, 02 :** హోలీ పండుగ రంగుల పండుగగా పిలవడం జరుగుతుందని మరియు ఈ పండుగ ద్వారా ఐక్యత ఏర్పడుతుందని కులమతాలకు అతీతం గా చాలా గొప్పగా నిర్వహించుకునే పండుగలో ఇది ఒకటని లిఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో, కరీంనగర్ లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో, అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణాలలో నిర్వహించినటువంటి ముందస్తు హోలీ వేడుకలకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాల్గుణ పౌర్ణమి రోజున హోలీ పండుగను మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం చాలా వైభవంగా ఆకాశమే హద్దుగా చాలా గొప్పగా కుటుంబ సభ్యుల ఆనందోత్స వాల నడుమ జరుపుకుంటారని వారు చెప్పారు. నేటికీ ఈ పండుగ తరగని ఉత్సాహంతో నిర్వహించుకుంటున్నారని ఎటువంటి భేదాలు లేకుండా ఈ పండుగను చాలా వైభవంగా ఉత్సాహం గా నిర్వహించుకోవడం మన భారతదేశ సాంస్కృతిక భావానికి గొప్ప ప్రతికని వారు అభివర్ణించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా ఫాల్గుణ పౌర్ణమిని జరుపుకుంటారని రంగులు చల్లుకుంటూ హోలికాదహ నం చేస్తూ కుల మతాలు భేదం లేకుండా ఆనందోత్సవాలతో హోలీకి ముందు హోలీ కి ముందు రాత్రి దుష్టశక్తులను నాశనం చేయడానికి భోగి మంటలు వెలిగిస్తారని మరియు సామాజిక ఐక్యతను ప్రదర్శించడానికి ఇది గొప్ప వేదికగా వాడుకుంటానని వారు చెప్పారు. ప్రజలు సరదాగా రంగుల నీరు చల్లుకుంటూ ఆనందాన్ని రెట్టింపు చేస్తారని వారు చెప్పారు. మనదేశంలోని మధురాలో హోలీని చాలా వైభవంగా వారం రోజుల ముందు నుండే నిర్వహిస్తానని మరియు నేటికీ ఈ పండుగకు యువతలో చాలా క్రేజ్ ఉన్నదని కేవలం రంగులతో మాత్రమే అపూర్వమైన అనుభవాలను పొందుతామని వారు చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి ఫలితాలు కార్యక్రమాలు ఆలోచింపచేసాయి ప్రధానంగా హోలీ భళే...భళే హోలీ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది మరియు ప్రాంగ ణాన్ని చక్కగా అలంకరించి పండగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని అపహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్‌ను కోరిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 2 :** జగిత్యాల పట్టణంలోని వార్డు 18 కళాచీవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అపహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు లేఖ రాశారు. పట్టణంలోని కళాచీ వాడలో 20 ఏళ్ల క్రితం అక్కడి స్థానికులు రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, ఫిబ్రవరి 24న అర్ధరాత్రి విగ్రహాన్ని ధ్వంసం చేసి కనుమరుగు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, కళాచీవాడలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వ నిధులతో శాశ్వతం ఏర్పాటు చేయాలని, విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## ఆనందానికి చిరునామాగా నిలిచిన

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "అనంతార"





**చురకలు విలేఖరి, కరీంనగర్, మార్చి, 02 :** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా విద్యలో రాణించడమే కాకుండా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్ మైదానంలో వేడుకగా నిర్వహించినటు వంటి "అనంతార" పాఠశాల వార్షికోత్స వ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. వేడుకల ప్రారంభోత్స వానికి ముందు వారు సాంప్రదాయాన్ని పాటిస్తూ చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని ఆచరించి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వేడుకలను విద్యార్థులకు కేరింతల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా క్రమశిక్షణను అనపర్చుకోవాలని మరియు క్రమశిక్షణ ద్వారా అనేక విజయాలను సొంతం చేసుకోగలుగుతారని వారు అభిప్రాయ పడ్డారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థుల ను మొబైల్ ఫోన్స్‌కు దూరంగా ఉంచాలని మరియు మొబైల్ ఫోన్స్ ద్వారా విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని విచారం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రుల యొక్క సమక్షంలో పిల్లలు చదవాలని మరియు తల్లిదండ్రుల యొక్క మార్గదర్శ కాలను పాటించి ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధంగా ఉత్తేజ ప్రచాలని వారు సూచించారు. నేడు భారతదేశం విప్లమాత్మక మార్పులను సృష్టిస్తూ సాంకేతిక రంగానికి పర్యాయపదంగా మలుచుకుంటూ యావత్ ప్రపంచాన్ని ఔరా అనిపిస్తుంది అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. విద్యార్థులు తరగతి గదిలోని విషయాలను సమగ్రంగా విశ్లేషణాత్మకం గా నేర్చుకొని పట్టు సాధించాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థు లు ప్రదర్శించినటు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆలోచింపచేసాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పోటీల లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. మరియుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ట్రెజరీ అధికారిగా బాధ్యతలు

# స్వీకరించిన ఎస్. మధు కుమార్



**చురకలు విలేఖరి, జగిత్యాల, మార్చి, 02 :** జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరిచిన ఎస్. మధు కుమార్‌ని టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు ఉద్యోగ జేఏసీ చైర్మన్ మిర్యాల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యం లో ఉద్యోగులు పుష్ప గుచ్ఛం అందించి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్‌రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ప్రయోజనాలకు సంబందించిన వివిధ అంశాలపై చర్చించారు. జిల్లా ట్రెజరీ అధికారి మధు కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ప్రయోజనాల కు సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించే విషయంలో తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఓ లు లావణ్య, గణేష్, శ్రీనివాస్, టిఎన్జీఓ జిల్లా కోశాధికారి సాహెద్ బాబు, జిల్లా నాయకులు రవి కుమార్, రాజేందర్, సుగుణాకర్, ప్రమోద్, హరి ప్రసాద్, ప్రమోద్ కుమార్, చందు, శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం నాయకులు రఘుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.